# గురుదొచ్చ్యం

ఇసుకమెట్ల కరుణ్

నా ఇద్దేబ్బేసము మొత్తంలో నాకు ఖనా కష్టం అన్పించిన తర్గతి మేత్తీస్ అయ్యోరు తర్గతి. ఈ అయ్యోరంటే బళ్ళోండే పిలకాయల్కందరికీ అడల్. ఈయన తన్నే తన్నులు, ఇచ్చే సిచ్చలు అంత భయానకంగా వుంటాయి. చింత మెల్లెల్తో తన్నడం మొదలెడ్తే ఈనాతి ఈనం అయిదు, ఆరు దెబ్బల్కి తక్కువ తన్నడు.



గుంజిల్లు పది, ఇరవైకి తక్కువ తీనీడు. ఇంక గోడకుర్చీలు, మోకాళ్ళమీద నడ్పించడాలు అబ్బో ఒహటి కాదులెండి, జెవిన్లల్లో ఖయిదీలకి ఆ మాదిరిగా సిచ్చలేత్తారని మా బల్లో పిలకాయలు అన్కుంటుంటారు. ఏమాటకామాటే చెప్పుకోవాలి, పిలకాయల్కి బాగా సదువొచ్చేది కూడా ఆ తర్గతిలోనేనంట. నేను మేత్తీస్ అయ్యోరు తర్గతి కెళ్తుండానని అయిదు సదివే నా యక్క చుగాబిని నాకు శానా శానా జాగ్గర్తలు చెప్పింది.

ఓ పొద్దుగాటి రేకుల షెడ్‌లో సాయిబులయ్యోరమ్మ తర్గతి, ఆ పక్కనే మేత్తీస్ అయ్యోరు తర్గతి, ఆ పక్కనే శారమ్మయ్యోరమ్మ తర్గతి వర్సనే వుంటాయి. ఈ షెడ్డును ఆనుకుని ఉన్న గదిలోనే గుడ్డి వంట్రాజు బళ్ళో పిలకాయల్కి మద్దేనం అన్నం వండుతుంటాడు. ఈ షెడ్‌లో వున్న తర్గతులలో చదివే పిలకాయల్కి కూర్సునే దానికి ముడ్డి కింద ఏమీ వుండవు. వట్టి గచ్చుమీదనే కూర్చోవాలి. నా మట్టుకు నాకు గచ్చుమీద కూర్సున్నంత సవుక్కిరంగా మళ్ళీ ఆ పై తర్గతుల్లో బెంచీల మీద కుర్సున్నప్పుడు లేదు. బెంచీల మీదంటే ఒకే తీర్గ కూర్సోవాల. అదే గచ్చుమీదైతే మనిట్టం ఎట్టాగైనా కూర్సోవచ్చు. కావలిస్తే పండుకోవచ్చు కూడా. నేనైతే మా అయ్యోరట్ట కునుకు తీస్తానే నేల మీద ఎల్లకిలా పడుకొని కాలుమీద కాలేస్కొని, నెత్తికింద చేతుల్బెట్టుకుని, రేకుల కింద గూడు పెట్కున్న పిచ్చుకలెంక చూస్తా వుంటా. ఒకేళ మా అయ్యోరు చెప్పే పాటం నచ్చలేదనుకోండి, ఆ పక్కనున్న శారమ్మయ్యోరమ్మ చెప్పే పాటమో లేకపోతే ఈ పక్కనున్న సాయిబులయ్యోరమ్మ ఆడ్పించే ఆటలో చూత్తూ నేను ఆ తర్గతులు సదివిన రోజుల్ని గెవనం జేస్కుంటా వుంటా. ఇసుగొచ్చిందనుకోండి, పైకిలేచి, చెయ్యి నా మొహం వరకు లేపి, మా మేత్తీస్ అయ్యోరు చూచేటట్టు ఒక్కేలో, రెండేళ్ళో పైకి లేచి నిల్చుంటా. అప్పుడు అయ్యోరు నన్ను బయటికెళ్ళమంటాడు. ఇట్టాగా నేను రోజుకి అయిదారుసార్లు బయటికెళ్ళి అటు, ఇటు తిరిగి, వచ్చేటప్పుడు వంట్రాజును

ఎచ్చరించుకొని వత్తా వుంటా.

మేము పిలకాయలం పెతిరోజూ బడికెళ్ళేటప్పుడు తినేదాన్కి ఏదొకటి, చింతపండులో జిలకర, ఉప్పు కలిపి మెత్తగా చేసిన ముద్దనో, నానేసిన సజ్జల్నో, ఏపిన జొన్నల్నో, కందిపప్పునో, బెల్లం తున్కనో జేబులో ఏస్కుని వచ్చి మా అయ్యోరట్టా నిద్దట్లోకి పోతానే మేము తినడం మొదలెట్టాము.

ఒగరోజు ఉదయం ఎదాపెకారం మా మేత్తీస్ అయ్యోరు మాచేత రెండొకట్ల రెండు అంటూ ఏడెక్కాల్దాకా చెప్పించి అల్సిపోయి నిద్దరపోతా వుండాడు. ధనలచ్చిమ్మి వాళ్ళింటికి చేలోంచి చెనక్కాయలు వచ్చినట్టుండాయి. ఆ పిల్ల గుప్పెడు ఉడకబెట్టిన చెనక్కాయల్ని ఓ గుడ్డలో చుట్టుకొని దాన్ని సంచిలో పెట్టుకుని వచ్చి మా అయ్యోరట్టా నిద్దరపోతానే, సయ్యిగ్గుండా ఎవ్వరికీ తెలీకుండా వాటిని బయటికి తీసి మూటిప్పింది. అంతే, ఆ పిల్ల మూట అట్టా విప్పి ఇంకా ఒక్క చెనక్కాయ కూడా వలవలేదు, ధనలచ్చిమి ఉడకబెట్టిన చెనక్కాయలు

అప్పుడు ధనలచ్చిమి ఆ మూట, మూటని గుత్తంగా అయ్యోరు చేతిలో పెట్టింది. అయ్యోరు ఆ మూటని ఇప్పదీసి ఒక్కొక్క చెనక్కాయని ఒలిచి, ఇత్తనాల్ని అరచేతిలో ఏస్కొని, భలేగ, నోట్లోకి ఎగరేస్కొని తింటా వుంటే, తర్గతిలో వుండే పిలకాయలం అందరం నోళ్ళు తెరచి, కన్నార్పకుండా అయ్యోరు చెయ్యెంక, నోటెంక చూత్తా వుండిపొయినాము అట్టా. చివరికి ఒంటిత్తనం కాయను గూడా ధనలచ్చికి పెట్టకుండా మొత్తం కాయలన్నీ ఒల్చుకుని తిని, పక్కనే బెంచీమీద పొద్దుగా పేర్చిన తొక్కల్ని జాగ్గర్తగా దోసిట్లోకి తీస్కొని గోడవతల్కి ఇసిరి, చెనక్కాయలు తెచ్చిన గుడ్డను ఇదిలించి భద్రంగా ధనలచ్చిమికి ఇచ్చేసినాడు.

తెచ్చిన ఇసయం తర్గతి, తర్గతంతా దావానలంలాగా పాకిపొయ్యింది. మేమంతా ఇక ఆ పిల్లని చుట్టేస్కుని ''ఓమేయ్, ధనలచ్చిమ్మి నాకొక కాయ పెట్టుమే' అంటూ ఆ పిల్లమీద పడ్డం ఆరంబించినాము. దాంతో ఆ పిల్ల ''ఉండండ్రా, అందర్కీ తలొక్కాయ ఇస్తా, గమ్మునుండండి, అయ్యోర్గాని లేచినాడంటే మనల్నందర్నీ చావదంతాడు'' అనింది. అహ, మేమింటామా, ఎవుడి ఆత్తరం ఆడిది. ఈ గలభాకి అయ్యోరు నిద్దరలేచి ''ఏందిరా, అదీ'' అన్నాడు. అయ్యోరు నిద్దర లేస్తానే ఎవుడి తావుకి వాడెల్లి కూర్సున్నాము. అయ్యోర్కి ఏదో జరిగిందని అనుమానం వచ్చినట్టుంది. ఈసారి మళ్ళీ ''ఏందిరా, గలభా?'' అని గట్టిగా అడిగినాడు. అప్పుడు ధనలచ్చిమి ఎగస్వార్టి ఛుబద్ర లేచి ''ధనలచ్చిమి ఉడకబెట్టిన చెనక్కాయలు తెచ్చింది సార్'' అనింది. దాంతో అయ్యోరు చెక్క కుర్సీమీద నిటారుగా కుర్సుని ''ఏయ్ మే, ఇట్టా పత్రా'' అన్నాడు. అప్పుడు ధనలచ్చిమి ఆ మూట, మూటని గుత్తంగా అయ్యోరు చేతిలో పెట్టింది. అయ్యోరు ఆ మూటని ఇప్పదీసి ఒక్కొక్క చెనక్కాయని ఒలిచి, ఇత్తనాల్ని అరచేతిలో ఏస్కొని, భలేగ, నోట్లోకి ఎగరేస్కొని తింటా వుంటే, తర్గతిలో వుండే పిలకాయలం అందరం నోళ్ళు తెరచి, కన్నార్పకుండా అయ్యోరు చెయ్యెంక, నోటెంక చూత్తా వుండిపొయినాము అట్టా. చివరికి ఒంటిత్తనం కాయను గూడా ధనలచ్చికి పెట్టకుండా మొత్తం కాయలన్నీ ఒల్చుకుని తిని, పక్కనే బెంచీమీద పొద్దుగా పేర్చిన తొక్కల్ని జాగ్గర్తగా దోసిట్లోకి తీస్కొని గోడవతల్కి ఇసిరి, చెనక్కాయలు తెచ్చిన గుడ్డను ఇదిలించి భద్రంగా ధనలచ్చిమికి ఇచ్చేసినాడు.

ఇహ, అప్పుడు ధనలచ్చిమి ఎక్కుళ్ళు, ఎక్కుళ్ళు బెట్టి ఏడ్వడం పారంభించింది. ఆ పిల్ల అట్టా, ఎందుకేడుస్తుందో అరదం కాక మా అయ్యోరు ఆ పిల్లెంక చూసి ''ఎందుకుమేయ్, అట్టా గేడుత్తున్నావ్'' అని అడిగినాడు. దాంతో ఆ పిల్ల ఇంకా ఎక్కువగా ఏడ్వడం పారంభించింది. అస్సలా పిల్ల ఎందుకేడుత్తుందో ఎంత బుర్ర గోక్కున్నా మా అయ్యోర్కి అరదం కాక మిగిల్న ఆడపిల్లల వంక చూసి ''ఎందుకుమేయ్, ఆ పిల్ల అట్టాగేడుత్తుంది?'' అని అడిగినాడు. అప్పుడు మళ్ళీ ఛుబద్ర పైకిలేచి ''నువ్వు ఆ పిల్ల చెనక్కాయల్ని తినేశావని ఆ పిల్ల ఏడుత్తుంది సార్'' అని చెప్పింది. దాంతో అయ్యోర్కి ఎక్కల్లేని ఆచ్చెరం వచ్చేసి, నమ్మలేనట్టు ధనలచ్చిమ్మి వంక చూసి ''దొంగ ముండా, నేను నీ చెనక్కాయల్ని తిన్నానని ఏడుత్తున్నావా? నువ్వు తెచ్చిన చెనక్కాయల్ని నేను తింటే, అయ్యోరు తిన్నాడని సంతోసించాలే గాని, ఇట్టాగా నీ యబ్బ సొత్తు మొత్తం నాకు దోచేసినట్టు కుళ్ళీ, కుళ్ళీ ఏడుత్తావా? అస్సల్కి మేమింత కట్టపడి మీకు సదువు చెప్పి మిమ్మల్ని గొప్పోళ్ళని చేత్తా వుంటే, అయ్యోర్లమీద చూపించాల్సిన భత్తి, ఇసోసం ఇదేనా? ఛీ, ఛీ ఈకాలం పిలకాయల్కి అయ్యోర్లమీద బొత్తిగా భత్తి, ఇసోసం లేకుండా పొయ్యింది. అస్సల్కి గురువు, అంటే, అయ్యోరు మీద భత్తి, ఇసోసం ఎలాగుండాలో మీరు తెల్సుకునేదాన్కి నేనో కత చెప్తాను అందరూ శద్దగా ఇనండి'' అన్నాడు.

మామూలుగా అయ్యోరు చెప్పే పాటాలంటే మనకంతెక్కవు. ఇదేదో కత అన్నాడు గాబట్టి ఇందాంలే అని, ఓ పక్కకి ఒత్తిగిలి పడుకొని, మోచెయ్యి నేలమీద ఆన్చి, అరచేతిలో తల పెట్టుకొని సగం కళ్ళు మూస్కుని ఆలకించడం మొదలెట్టినా.

అదేదో రాజ్జెంలో అంట ఆయనెవ్వరో ఒక అయ్యోరంట. ఆ అయ్యోరు బాణాల్యెయడం ఎట్టాగో భలే నేర్పించేసేత్తాడంట. బాణాలెయ్యడం ఎట్టాగో ఆ అయ్యోరు నేర్పించినట్టు ఆ చుట్టుపక్కల ఏ అయ్యోరు కూడా నేర్పించలేడంట. దాంతో ఎక్కడెక్కడినుంచో పెద్దోళ్ళు ఆళ్ళ పిలకాయల్ని ఎంటబెట్టుకుని ఈ అయ్యోరు దగ్గరకొచ్చి ''అయ్యోరా, మా పిలగాడిక్కూడా, బాణాలెట్టెయ్యాలో నేర్పించు నీ రుణం ఉంచుకోంలే, సమ్మచ్చరానికి తూముడో, రెండు తూములో గింజలిస్తాం, గొర్రె పిల్లనో, మేక పిల్లనో ఇస్తాం, కాకరకాయలో, బీరకాయలో, సొరకాయలో మా దొడ్లో ఏయి కాస్తే అయ్యిస్తాం'' అన్జెప్పి ఆ అయ్యోరు బళ్ళో పిలకాయల్ని చేర్పించి ఎళ్తుంటారంట. ఈ అయ్యోరు బళ్ళోనే అజ్జునుడు కూడా చేరుండాడంట. అజ్జునుడు ఎవురంటే భారత యుద్దంలో బాణాలేసి, శానామందిని చంపేసినాడంట, అంతటి ఈరుడంట. దారప్పోగొకటి ఈ కొసా నుంచి ఆ కొసాకి కట్టి దాన్ని తెంచమంటే దూరం నుంచి దాన్ని బాణంతో పుటుక్కున తెంచేస్తాడంట. అంత గురిగ్గా బాణాలేత్తాడంట.

ఆ పక్క ఊళ్ళోనే ఈకలవ్వోడనే ఒకడుండాడంట. ఆడికి ఈ అయ్యోరు బళ్ళో చేరి బాణాలెయ్యడం ఎట్టాగో నేర్చుకోవాలని కుశాలేసిందంట. అంతే ఆడు నేరుగా ఈ అయ్యోరు దగ్గరకొచ్చి, ''అయ్యోరా, ఈ సుట్టుపక్కల నేను బాగా ఇచారించినా నా ఎరుకలో నీమ్మాదిరిగా బాణాలెయ్యడం ఎట్టాగో నేర్పించగల్గినోడు ఇంకోడు లేడు. ఈ ఇసయంలో నువ్వే మొన్గాడివి. నేను కూడా నీ బళ్ళో చేర్తాను. నాక్కూడా బాణాలెయ్యడం ఎట్టాగో నేర్పించు. నేనూ అందర్లాగే అంతో, ఇంతో ఇచ్చుకుంటాను'' అని అన్నాడంట. దానికి ఆ అయ్యోరు ఆడెంక ఎగాదిగా చూసి ''ఓరి, దేబెర మొగం నాయాల, ఇప్పుడంట్రా వచ్చేది. రెండ్రోజుల ముందొచ్చుంటే నీయబ్బ సొమ్మేం పొయ్యేది, రెండ్రోజుల కితమే నా బళ్ళో సీట్లన్నీ పిలప్పు అయిపొయినాయి. నీకు సీట్లేదు, ఎల్లెల్లు, ఎల్లి ఏ పంగుమాలిన బళ్ళోనో చేరి, ఏ పంగుమాలిన అయ్యోరు దగ్గరో బాణాలెయ్యడం నేర్చుకో, పో'' అని అన్నాడంట. దాంతో మన ఈకలవ్వోడు దిగాలుగా ఎనక్కి తిరిగొచ్చి, ఆ అయ్యోరులాగే బొమ్మొకటి గీస్కొని, దాన్కి పటం గట్టించుకుని, చెట్టుకి ఏలాడదీస్కొని దాన్ని పటం అన్కోనకుండా నిజ్జం అయ్యోరని అన్కొంటా, ఆ పటం ముందు నిల్చుని బాణాలెయ్యడం ఎట్టాగో నేర్చేసుకున్నాడంట.


అప్పుడు ఒకనాడేం జరిగిదంటే ఈ అయ్యోరు భార్య అయ్యోరమ్మకి కవుజు పిట్టల ఏపుడు తినాలన్పించిందంట. ఆరోజు రాతిరి అయ్యోరుతో ఆయమ్మ తనకు కవుజు పిట్టల ఏపుడు తినాలన్పిస్తుంది అని చెప్పిందంట. దాంతో అయ్యోరు ఆ మరుసటిరోజు ఉదయాన్నే లేచి ఓ నాలుగు బాణాలు సంచిలో ఏస్కుని, విల్లు తీస్కుని, బాగా బాణాలేసే అజ్జునుడిని ఎంటబెట్కుని కవుజు పిట్టల్ని కొట్టేదాన్కి అడివికెళ్ళినాడంట. అక్కడ కవుజు పిట్టనొకదాన్ని చూసి, విల్లు బాణం అజ్జునుడికిచ్చి, ఆ పిట్టని కొట్టమన్నాడంట. అప్పుడు అజ్జునుడు ఒక్కంటితో బాగా గురిచూసి బాణం ఒదిల్నాడంట. అదికాస్త తుస్సుమని కవుజు పిట్ట ఈ పక్కనుంటే బాణం ఆపక్కనుంచి ఎళ్ళిందంట. (ఇందాకేమో దారప్పోగునైనా బాణంతో తుంచేత్తాడు అన్నాడు. ఇప్పుడేమో బాణం తుస్సుమనిందంటుండాడు). అప్పుడు ఎక్కడినుంచో ఇంకో బాణం సప్ మంటూ వచ్చి ఆ పిట్టకి గుచ్చుకు

నిందంట. ఈ బాణం ఏసింది ఎవర్రా అని ఆ అయ్యోరు ఎనక్కి తిర్గిచూస్తే, అప్పుడు అక్కడికి మన ఈకలవ్వోడు, బాణం, విల్లు చేతపట్టుకుని వస్తుండాడంట. ఆడిని చూస్తానే అయ్యోరు "ఓరి, దేబెరమొగం నాయాల, నువ్వంట్రా బాణం ఏసింది" అని, ఈడు ఏరే బళ్ళో, ఏరే అయ్యోరు దగ్గర బాణాలెట్టెయ్యాలో నేర్చేసుకోనుంటాడన్కొని "నీకు బాణాలెట్టయ్యాలో నేర్పించిన పోరంబోకు ఎదవ ఎవడ్రా?" అని అడిగినాడంట. అప్పుడు ఈకలవ్వోడు "నువ్వేకదా అయ్యోరా" అన్నాడంట. దాంతో అయ్యోర్కి కోప్మొచ్చి "లండి కొడకా, ఈ ఏరియా మొత్తాన్కి నేనే పెద్దయ్యోర్ని, నాతోనే శకాలు పడతావంట్రా? కాళ్ళిరగ్గొడ్తాను ఎదవనాయాల" అని అన్నాడంట. అప్పుడు మన ఈకలవ్వోడు "నిజ్జం అయ్యోరా, నీకో ఇషయం చూపిస్తా, రా" అని, అయ్యోర్ని ఎంటబెట్కొని ఎళ్ళి, అయ్యోరి పటం చూపించి, ఆ పటాన్కి నిజ్జం అయ్యోరు అన్కొని తానెట్టా నేర్చేసుకునిందీ చెప్పి నాడంట. దానికయ్యోరు సంతోషించి (సంతోషించి నాడో, నాకన్నా నా పటమే బాగా నేర్పించిందని ఏడ్సినాడో) "ఒరేయ్, ఈకలవ్వోడా, నా దగ్గర నేర్సుకున్నోళ్ళందరూ, గురుదచ్చిన్‌గా నాకేదో ఒహటి ఇస్తుంటారు కదా, నువ్వు నా పటం పెట్కొని నేర్సుకున్నావు కదా, మరి నువ్వు, నాకు గురుదచ్చిన్‌గా ఏమిస్తావు?" అని అడిగినాడంట. దాంతో ఈకలవ్వోడు, అంత పెద్దయ్యోరే నన్నడ్గి నాడే అని పెగ్గికి పోయి, "అయ్యోరా, నువ్వేం క్కావాలంటే అదిస్తాను" అన్నాడంట. అప్పుడు అయ్యోరు "నాకు, నీ బొటన ఏలు ఇచ్చెయ్యి" అన్నాడంట. అంతే, ఆ మాటతో మన ఈకలవ్వోడు బాణం దీస్కొని, దాంతో బొటన ఏలుని పర, పరా కోడిమెడ కోసినట్టు కోసి, దాన్ని అయ్యోరు చేతిలో పెట్టినాడంట. అదీ కథ గురువు మీద బత్తి, ఇస్సోసం అంటే అలాగుండాలంట, అని మా మేత్తీస్ అయ్యోరు కథ చెప్పటం ముగించినాడు.

ఈ కథంతా నాకు బాగానే అరదమయ్యింది గాని, కథలో ఒక్కమాటే నాకు అరదం గాల. అదేందంటే 'గురుదచ్చిన్' అనే మాట నాకేదన్నా సదువు ఇసయంలో అరదం గాకపోతే నేను అయిదు సదివే నా యక్క చుగాచినిని అడుగు తాను. ఆ పిల్ల ఇట్టాంటి సదువుకి సంబంధించిన ఇషయాలు భలేగ, కరట్టుగా చెప్పేస్తాది. అంతే కాదు ఆ పిల్లకి పజ్జనిమిది ఎక్కాలొచ్చు. కాని మాకల్లా బడి మొత్తానికి తెల్విగల్లోడు ఎవుడంటే దేవదాసయ్యోరు కొడుకు 'సుజ్జి'గాడు. ఈడు నాల్గో తర్గతి సదూచుండాడు అప్పుడే ఈడికి పదా రెక్కాలొచ్చు. అంతేకాదు పెతీరోజూ పేత్థనలో పెతిగ్న చూడకుండా మా యందరిచేత చెప్పిస్తాడు. ఈడు పెద్దయితే పేద్ద శాస్త్రగ్నుడు అయిపొయ్యి ఏ రైలు ఇంజన్నో లేకపోతే ఏ కరెంటు తీగనో కనిపెట్టే స్తాడని మా బళ్ళో ఈడి గురించి అప్పుడే పెచారం మొదలయ్యింది. సరే, ఆడితో మనకెట్టాగు పరి చయం లేదు కాబట్టి, నేను ఇంటికొచ్చిన తర్వాత మా యక్కని కేకేసి "ఓమేయ్, గురుదచ్చిన్ అంటే యావిటిమేయ్" అని అడిగినా. దానికి ఆ పిల్ల మొగం చిట్లించి "మళ్ళీ చెప్పు" అనింది. "ఓ మేయ్, గురువులంటే మన అయ్యోర్లంట. దచ్చిన్ అంటే యావిటో చెప్పు" అన్నా. దానికి ఆ పిల్ల "ఒ రేయ్, నువ్వు బాస మార్చేసి చెప్తుండావురా" అని అనింది. అప్పుడు నేను ఆ పిల్లకి మా అయ్యోరు చెప్పిన కథంతా చెప్పినా. అంతా విని ఆ పిల్ల "ఒ రేయ్, నువ్వు బాస మార్చేసినావురా అది గురుద చ్చిన్ గాదురా, గురుబిచ్చం. అంటే, మనం పెద్ద య్యాక, గొప్పోళ్ళం అవుతాం గదా, అప్పుడు మన అయ్యోర్లు మన్దగ్గరకొచ్చి మనల్ని యావన్నా అడు గుతారన్నమాట" అని కరట్టుగా చెప్పేసింది. అప్పుడు నేను "అంటే నీ అబ్మతం యావిటిమేయ్, రేపు మనం పెద్దయ్యింతర్వాత మనయ్యోర్లు మన్ద గ్గరికొచ్చి, నా కాలో, నీ చెయ్యో, అడుగుతారంటా వా?" అన్నా. అప్పుడా పిల్ల "ఛీ, ఛీ మనయ్యోర్లు అట్టా ఎందుకడుగతార్రా, ఏ డబ్బులో మనల్ని అడుగతారు" అని చెప్పింది.

అప్పట్నుంచి నేను మా మేత్తీస్ అయ్యోర్కి కాస్త దూరంగానే ఉంటుండా. ఇంతకుముందు రోజుకి అయిదారుసార్లు, ఒక్కేలో, రెండేళ్ళో చూపించి బయటికెళ్లేవాడిని. ఇప్పుడు రోజుకి మూడు, నాల్గుసార్లకంటే ఎక్కువసార్లు బయటికి ఎల్లడం లేదు. ఎందుకంటే రేపు నేను పెద్దయ్యిం తర్వాత ఈ అయ్యోరు నా దగ్గరకొచ్చి ఏ రూపాయో, రెండ్రూపాయలో అడిగాడనుకోండి నా జేబులో డబ్బు లీసి ఆయనకి య్యాల. 'యావిటి కొచ్చిన మొహవా టాలు మనకు' అని అనుకొని ఆయన్తో కాస్త దూరంగానే వుంటుండా.

అట్టాంట ప్పుడ మా అయ్యోర్కి నామీద ఇపరీతంగా పేమా భిమానాల్ని పుట్టించే ఛంగటన జరిగింది. ఓరోజు ఉదయాన్నే మా అయ్యోరు మాచేత ఎక్కాల్చెప్పిస్తా ఉండాడు. ఇంతలో వంట్రాజు "ఓ అయ్యోరా, కట్టెపు ల్లల్లో మంట్రగబ్బ లుండాయి" అని అరుస్తూ అడావు డిగా వచ్చినారు. అప్పుడు మా అయ్యోరు, అయ్యోరు ఎన్క మేము కొందరం ధయిర్రెం ఉన్న పిలగాయలం వంటగది లోకి ఎళ్ళినాము. మా అయ్యోరు కట్టెపుల్లల దగ్గర నిల్చొని జాగ్గర్తగా వాటెంక చూస్తుండాడు. నేనేమో ఆ పక్కనే పొయ్యి దగ్గర నిల్చోనుండా. పొయ్యి మీద అన్నం కుతకుతా ఉడుకుతోంది. పొయ్యిలో కట్టెపుల్లలు భగ, భగా మండుతుండాయి. మా అయ్యోరు కొంచెం కిందికి వంగి ఓ పుల్లను కది లించినాడు. అప్పుడు ఓ మంట్రగబ్బ కొండెం పైకెత్తి బైటికొచ్చి గబుక్కున లోపలికెళ్ళింది. మా అయ్యోరు అధాట్టుగా ఎనక్కి జరిగి నా ఎంక చూచి "ఒరేయ్ జానిగా ఆ ఊదురుగొట్టం అందివ్వు" అన్నాడు. (మా నాయన నన్ను ముద్దుగా జాని అని పిలుస్తాడు. దాంతో మా బళ్ళో అందరూ నన్ను జానిగా అని పిలుస్తారు). నేను ఊదురుగొట్టం ఎక్కడుందా అని చూసినా. అది ఎక్కడుందో, ఎట్టా గుందో చూసేటప్పటికి నా గుండె గుభేల్‌మనింది. ఈ గుడ్డిరాజు ఆ ఇనుం ఊదురుగొట్టాన్ని కట్టెపుల్ల అన్కొని, పుల్లల్తోపాటు దాన్ని కూడా పొయ్యిలో పెట్టుండాడు. ఆ మంటకి పొయ్యిలోనున్న ఊదురు గొట్టం రెండవ చివర ఎర్రగా నిప్పులాగా కాలింది. అట్టాంటిదాన్ని మా అయ్యోరు అందివ్వ మంటుండాడు. నాకు ఏమి చెయ్యాలో పాలుపోక గమ్మున నిల్చున్నా. కాస్సేపటికి మళ్ళీ మంట్రగబ్బ బయటికొచ్చి లోపలికెళ్ళింది. ఈ తేప అది మా అయ్యోరు కాలుదాకా వచ్చి ఎనక్కెళ్ళింది. దాంతో



మా అయ్యోరు ''ఒర్రేయ్, జానిగా ఊదురు గొట్టం ఇమ్మంటే ఇవ్వవేందిరా, ఎధవా'' అంటూ గట్టిగా అరిచినాడు. దాంతో నేను 'ఎవరి ఖర్మకు ఎవరు బాద్దెలు' అన్కుంటూ, కాలకుండా ఉన్న ఊదురు గొట్టం చివరను పట్టుకుని ఎర్రగా కాలి కణకణమంటున్న రెండవ చివరను ఆయన వయిపు చాపి ''ఇదిగోస్సార్, తీసుకో'' అన్నా. అయ్యోరు కట్టెపుల్లల ఎంక జూస్తూ చెయ్యి ఎనక్కి చాపి అధాటుగా ఆ ఊదురు గొట్టాన్ని గట్టిగా పట్టుకున్నాడు. అంతే, పెద్దగా ఓ పొలికేక ఏసి ఆ ఊదురు గొట్టాన్ని కిందకి జార ఇడిచి అంతెత్తున ఎగిరినాడు. అయ్యోర్లు అంతెత్తు ఎగరగలరని నేనెప్పుడూ అనుకోల. ఇషయం తెలియని మిగిలిన పిలకాయలు 'అబ్బా, మా అయ్యోరు గగ్గరించి, భలేగ ఎంతెత్తు ఎగిరినాడో' అనుకుంటూ ఆచ్చెర్రంగా ఆయనెంక చూసినారు. అయ్యోరు కిందపడి కాలిన చెయ్యిని ఇదిలించుకుంటూ, కాలని చేత్తో, ఊదురుగొట్టం కాలని పక్క పట్టుకొని నన్ను కొట్టడం ఆరంభించినాడు. అసలే కోపిష్టి అయ్యోరు ఆపైన చెయ్యి కాలింది ఇక అయ్యోరు పూనకం ఎట్టాగుంటుందో ఆలోచించండి. ఒక్కొక్క దెబ్బకు నా చొక్కా కాలి లోపలనున్న చర్మానికి ఆ నిప్పు తాకుతుంటే నాకు పైపేనాలు పయ్యినే పొయ్యినట్టు అన్పించి, ''ఛమించు అయ్యోరా, ఛమించు'' అని అరుస్తూ అయ్యోర్కి అందకుండా లగెత్తుతుండా. అయ్యోరు శిగండిలాగ నా ఎంటపడి కొడ్తా ఉంటే ఆ దెబ్బల్కి తట్టుకోలేక 'బతికుంటే బలుసాకు తినైనా బతకొచ్చు' అన్కొంటూ కరతుమ్మ చెట్లకి అడ్డంపడి లగెత్తి మా ఇంటికెళ్ళి మాయమ్మ కాళ్ళు పట్టుకొని బోరుమని ఏడ్చినా. మాయమ్మ, నన్ను, మా నాయన దగ్గర్కి తీస్కెళ్ళి కాలిన చొక్కా చూపించి, మా నాయన్ని నాకు తోడ్జేసి పెద్దయ్యోరు దగ్గర్కి పంపింది. మా నాయన, పెద్దయ్యోర్కి కాలిన నా చొక్కా బొక్కలు, నా ఈపు మీద కాలిన వాతలు చూపించినాడు. మేత్తీస్ అయ్యోరొచ్చి ఆయన కాలిన చెయ్యి చూపించినాడు. నాదేముంది గాని, అయ్యోరు చెయ్యి భలేగ కాలింది. ఆ చేతికి తిరిగి ఛరమం రావాలంటే చాలాకాలం పడుతుందంట. అయ్యోర్లతో మా నాయన రాజీకొచ్చేసి ఆరోజుకి నన్ను ఇంటికి తీసుకొచ్చేసినాడు. ఈ ఇసయం బడి మొత్తానికి తెలిసిపోయి నేనెల్తుంటే ''ఈడే, మేత్తీస్ అయ్యోర్ని కాల్చింది'' అంటూ ఆడా,మగా ఒందరూ గుసగుసలాడ్కునేటోళ్ళు. తర్గతి బయట నా ఇలువ అట్టాగుంటే, తర్గతిలో మాత్తరం మా అయ్యోరు నన్నో చూపు చూడ్డం మొదలెట్నాడు.



పెతీరోజూ నాకు ఛపరేట్‌గా ఓమ్‌వర్కు ఇచ్చేటోడు. అప్పజెప్పమనింది అప్పచెప్పకపొయ్యానో ఇక జూస్కో, ఈరబాదుడు బాదేవాడు. అట్టాబాది, చివర్లో ఈ ఇసయం ఇంట్లో చెప్తే తాటదీస్తానని ఎచ్చరించేవాడు. ఇంకేముంది సమ్మచ్చరం చివర్కి వచ్చేటప్పటికి నాకు పదారెక్కాలొచ్చేసినయ్. సూడకుండా దేన్నైనా తప్పుల్లేకుండా రాసేత్తుండా. అట్టాగా నా ఇద్దెబ్బేసానికి గట్టి పునాది ఏసినాడు మా మేత్తీస్ అయ్యోరు.

నేను అయిస్కూలుకి ఎళ్ళిన తర్వాత, మా మేత్తీస్ అయ్యోరు రిట్టైర్మంటు అయినాడు. ఆయన్కి ఒక్కడే కొడుకంట. అయ్యోరమ్మకేమో ఆచ్మా అంట. ఎప్పుడూ అయ్యోరమ్మకి అనారోగ్గెమే. ఈయనకొచ్చే పించను చాలా తక్కువంట. కొంతకాలాన్కి అయ్యోరు కొడుకు, అయ్యోర్ని, అయ్యోరమ్మని ఇంట్లోంచి తరిమేసినాడంట. అయ్యోర్కొచ్చే పించను అయ్యోరమ్మ మందుల్కే చాలేది కాదంట. అప్పుడప్పుడు అయ్యోరు మా ఇంటికొచ్చేవాడు. మాయమ్మ ఏ ఇరవయ్యో, యాబయ్యో అయ్యోరు చేతిలో పెట్టేది. మా నాయన 'మనకే కట్టంగా ఉంది కదే' అని అంటే ''పోన్లెయ్యా, మన బిడ్డల్కి సదువు చెప్పినాడు, కట్టంలో కట్టం' అని మాయమ్మ అనేది. మరికొంత కాలాన్కి అయ్యోరు కట్టం చూళ్ళేకేమో అయ్యోరమ్మ సచ్చిపొయ్యింది. ఆమెను చూడ్డాన్కి మా బళ్ళో అయ్యోర్లు, తెల్సినోళ్ళు అయ్యోరింటికెళ్తే, తాను మందులు కొన్లేకపోబట్టే అయ్యోరమ్మ సచ్చిపొయ్యిందని. లేకపోతే ఇంకొంతకాలం బతికేదని' చెప్పి మా మేత్తీస్ అయ్యోరు బోరున ఏడ్సినాడంట. అయ్యోరమ్మ సచ్చిపొయిన కొంతకాలానికి అయ్యోరు ఊళ్ళోంచి ఎటో ఎళ్ళిపోయినాడు. ఆ తర్వాత ఎవ్వరికీ మళ్ళీ కనపళ్ళేదు.

ఆమద్దెన నేను మా అములక్కని చూద్దామని గూడూరుకెళ్ళి, బస్టాండు దగ్గర అంగట్లో పండ్లు కొంటుండాను. అప్పుడు నా పక్కగా ఎవరో ఆగి జాగింగ్ చేస్తున్నట్టు కాళ్ళు పైకి, కిందికీ ఆడిస్తూ, గాలి ఎగబీలుస్తుంటే ఎవ్వరా అని ఎనక్కి తిరిగి చూశాను. ఎవరో పిచ్చోడు. మురిగ్గానున్న గుడ్డలేస్కుని, పాత గోనెసంచిలో చిత్తు కాగితాలు ఏస్కుని తలంతా దుమ్ము కొట్టుకుని, ఎర్రగానున్న కళ్ళతో చాలా గలీజుగా వుంటే అసయ్యంగా తల పక్కకి తిప్పుకొన్నాను. వెంటనే ఏదో గుర్తొచ్చిన వాడిలాగ చివాలున వెనక్కి తిరిగి ఆయన కళ్ళల్లోకి చూసినాను. ఆ కళ్ళు నన్ను నిర్దేశించిన కళ్ళు. నాకు చదువు చెప్పిన కళ్ళు. ఆయన ఎవరో కాదు మా మేత్తీస్ అయ్యోరు. ఒక్కసారిగా ఆశ్చర్యపోయి ఆయన దగ్గరకెళ్ళి ''స్సార్, మీరు మేత్తీస్ అయ్యోరు కదూ'' అన్నాను. అందుకాయన వెంటనే ''నేన్గాదు, నేన్గాదు'' అని అరిచినాడు. నాకు తెలుసు ఆయన మా మేత్తీస్ అయ్యోరే కానీ ఇప్పుడు పిచ్చోడు. కిందకి, జాగింగ్ చేస్తున్న ఆయన కాళ్ళ వైపు చూశాను. ఆయన జాగింగ్ చెయ్యట్లేదు, మండుటెండకి తారు రోడ్డు మీద కాళ్ళు కాల్తుంటే కాళ్ళని రోడ్డుమీద ఆన్చలేక అలా పైకి, కిందికి ఆడిస్తున్నాడు. అప్పుడు నేను, రెండ్రోజుల ముందే కొనుక్కున్న నా కొత్త బాటా చెప్పులు తీసి మా అయ్యోరు కాళ్ళకి తొడిగినాను. జేబులోంచి డబ్బులు తీసి అయ్యోరు జేబులో పెత్తే ఆ డబ్బుల్ని అయ్యోరు సంచిలోని చెత్త కాగితాల మధ్యలోకి విసిరేసినాడు. అరటి పళ్ళు ఓ హస్తం తీసుకొని నేను, అయ్యోరికిస్తే, వాటిని గబుక్కున అందుకుని, ఎవురైన లాగేస్కుంటారేమోనన్నట్టు, నా చెప్పులేస్కుని పరిగెత్తుకుంటా ఎళ్తున్న మా అయ్యోరు వైపు నా రెండు చేతులెత్తి దండం పెట్టాను. ''వీడెవుడో చూస్తే, చదువుకున్నోడు లాగున్నాడు, ఈ పిచ్చోడికి ఇంత మర్యాదచేసి దండం పెట్టుకుంటున్నాడేంటి' అని చుట్టుపక్కలోళ్ళు నన్నో పిచ్చోడిలాగా చూసుండొచ్చేమోగాని, ఆయన నాకు పిచ్చోడు కాదు, చదువు చెప్పిన గురువు.

అప్పుడెప్పుడో చిన్నప్పుడు ఈ అయ్యోరు చెప్పిన 'గురుదచ్చిన' కథను, గురు బిచ్చంగా మార్చిన నాయక్క సుహాసిని ఇప్పుడు అయ్యోరమ్మగా పనిచేస్తోంది. ఆమెను అడగాలి ఇప్పుడు నేను అయ్యోరికిచ్చింది 'గురుదచ్చినా లేకపోతే గురుబిచ్చమా?' అని అనుకుంటూ అక్కడినుంచి భారంగా కదిలినాను.

★